శాంతి భద్రతలను కాపాడటమే పోలీసుల లక్ష్యం:సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సమాజంలో శాంతి భద్రతలే పోలీసుల లక్ష్యం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.మదుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి విఎన్ కె చైతన్య అధ్వర్యంలో శనివారం రాత్రి శెట్టిగుంట గ్రామ పంచాయితీ పరిధిలోని జ్యోతి (లెప్రసి) కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు రహస్య సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.పిల్లలను తీసుకుని పోయే మహిళలు సంచరిస్తున్నారు, ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.దొంగ తనాలకు పాల్పడే ముఠా ను గుర్తించాలన్నారు.716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి దాటుకునే సమయంలో ఇరువైపులా చూసుకుని దాటుకోవాలన్నారు.అందరూ సమన్వయంతో వ్యవహరించి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని చూసించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. పోలీసులు అనిల్ కుమార్, మహేష్, సుమన్, లెప్రసి కాలనీ వాసులు ధనుంజయ నాయుడు, అలీబాబా, రవికుమార్, వెంకటముని, మహిళలు తదితరులు అవగాహన సదస్సు లో పాల్గొన్నారు.

'సురక్ష' విజయవంతం

6326 మందికి వైద్య పరీక్షలు -201 మందికి ఆరోగ్యశ్రీ -అధికారుల సమిష్టి కృషి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఎర్రగుంట్ల పురపాలికలో ఒక వైద్య శిబిరం నిర్వహించగా గ్రామీణ ప్రాంతాల్లో 13 శిబిరాల ద్వారా మొత్తం 6326 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 201 మందికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం విభాగానికి రెఫర్ చేశారు. వైద్య శిబిరాలను మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రంతుల్లయ్య, మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ పర్యవేక్షించగా ప్రత్యేక వైద్యులతో పాటు ఎర్రగుంట్ల, చిలమకూరు డాక్టర్లు శ్రీనాథరెడ్డి, నాగార్జున, పద్మావతి, జ్యోత్స్న, సాయిచరిత పాల్గొని సేవలందించారు. వీరికి వైద్య సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సహకరించారు. ప్రభుత్వ ఆశయం మేరకు అధికారుల సమిష్టి కృషి ఫలించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులైన స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి, పొన్నా శీను వైద్య శిబిరాలకు హాజరయ్యారు.

వైద్య, ఆరోగ్యశాఖవై ఆర్డీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రత్న కుమారి

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్యశాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ గా డాక్టర్ రత్న కుమారి శనివారం కడపలోని రీజనల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆమె ఏలూరు జిల్లా ఎయిడ్స్ లెప్రసీ అండ్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ గా పనిచేస్తూ పదోన్నతి పై రీజనల్ డైరెక్టర్‌గా ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆడిసినల్ డైరెక్టర్ (ఎం సీ హెచ్)డాక్టర్ కేవీ ఎంఎన్ ఎస్ అనిల్ కుమార్ ఇంచార్జ్ రీజనల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ వచ్చేవారు.ఈ స్థానంలో డాక్టర్ రత్న కుమారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కడప రీజనల్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రత్నకుమారి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆర్డీ ఆఫీస్ సిబ్బంది ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ లు అథావుళ్ళ,బత్తినయ్య,వనిషా,ఆర్డీ ఆఫీస్ ఆశిబ్బంది అందరు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా విధులు నిర్వహిస్తాం: ఆర్‌డి

కడప ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రత్న కుమారి సందర్భంగా మాట్లాడుతూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని,వైద్య అధికారులు, సిబ్బందికి, అధికారులకు అందుబాటులో ఉండడమే కాకుండా వారి సేవలను ప్రజలకు మరింతగా ఉపయోగించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

చంద్రబాబు క్షేమం కోసం పూజలు టిడిపి నేతల పూజలు

విశాలాంధ్ర-చెన్నూరు : స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో రాజమహేంద్రవరం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంతోపాటు క్షేమంగా ఉండాలని కోరుతూ స్థానిక ప్రసన్న వెంకటేశ్వర స్వామి(కోట్ల స్వామి) ఆలయంలో టిడిపి నేత గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి ఆధ్వర్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారన్నారు. ఎలాంటి తప్పు చేయని మా పార్టీ అధినేత నేత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష పార్టీలపై అనవసర కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని వారు ఆరోపించారు. త్వరలోనే చంద్రబాబు బయటికి రావడం , వచ్చే ఎన్నికల్లో విజయ కేతనం ఎగరవేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ తాడిగుడ్ల వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న) యువ నాయకులు ఆవుల పవన్ కుమార్ రెడ్డి, ఐ టి డి పి ఛాంపియన్ మణికంఠ, వీరారెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ను పునరుద్ధరించాలి

పాత పెన్షన్ పాలసీకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది

కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీగా స్వాగతిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైసిపి ప్రవేశపెట్టిన జిపియస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్)ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలనీ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిపిఎస్ తో ఉద్యోగస్తులు సంతృప్తిగా లేరని ఆయన పేర్కొన్నారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాట చెప్పడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటను జగన్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు. పాత పెన్షన్ పాలసీకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ పాలసీ అమల్లో ఉందన్నారు. రాబోయే ఎలక్షన్లలో వైసిపికి ఉద్యోగస్తులు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రాష్ట్ర కార్యదర్శి పెనుబాల విక్కి, టాక్సీ యూనియన్ నగర అధ్యక్షుడు హబీబుల్లా, రాజశేఖర్,సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంబటూరులో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఎక్కడ..?: పుత్తా ఎల్లారెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబటూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నానని చెబుతున్న ఎమ్మెల్యే మా గ్రామంలో ఎంత అభివృద్ధి చేశాడు తెలియపరచాలన్నారు. నాలుగున్నరేళ్ళు చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఏం చేస్తారు.. అందులో భాగంగా రైతు భరోసా గ్రామ సచివాలయం వాటర్ ప్లాంట్ ప్రజా ప్రతినిధులు ప్రారంభించడం వలన అది అభివృద్ధి చేసినట్ల అని ఆయన ప్రశ్నించారు.రైతు నాయకుడు అని చెప్పుకునే ప్రసాద్ రెడ్డి ఎంత మంది రైతులకు మేలు చేశారు. అది మా గ్రామంలోని ప్రతి రైతుకు తెలుసని తెలిపారు. గత 23 సంవత్సరాల క్రితం మా గ్రామం వదిలి కమలాపురం నగరంలో నివసిస్తున్న ఆ వ్యక్తి గ్రామ ప్రజల కష్టాలు ఏమాత్రం తెలియదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. విగ్రహ ఏర్పాటుపై కోర్టుకు వెళ్లి స్టే ఇచ్చారన్నారు.కోర్టు స్టే ఉన్నప్పటికీ పెరుగు అశోక్ యాదవ్ అను వ్యక్తి ముసుగును తొలగించి కార్యక్రమం పూర్తి అయ్యేవరకు అలాగే ఉంచారు.. ఉంచడంపై కోర్టు ఇచ్చిన స్టేట్ ఇంత మాత్రం మీరు గౌరవిస్తున్నారు తెలుస్తుంది అన్నారు.కొంతమంది అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ ఎవరో ఆకతాయి తీశారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. పోలీస్ స్టేషన్‌కు విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని ఫిర్యాదు చేయడానికి వస్తే నన్ను స్టేషన్ వద్ద కూర్చోబెట్టి సంబటూరు గ్రామానికి వెళ్లిన ఎస్సై చిన్నపెద్దయ్య దగ్గరుండి విగ్రహాన్ని పెట్టించారు. ఈ విషయం అందరికీ తెలిసిందన్నారు. ముసుగు తీసిన పెరుగు అశోక్ యాదవ్ పై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారా. అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికన్నా కోర్టును గౌరవించేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాపు ప్రచార నాయకుడు దాదిరామయ్య తదితరులు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసన

అన్ని పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా శనివారం అన్ని పార్టీల ప్రజాసంఘాలు భారీ సంఖ్యలో ర్యాలీ చేపట్టాయి. కడప రవీంద్ర నగర్ నుంచి పాత బస్టాండ్ మీదుగా మరియు నాగరాజు పేట మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి సెవెన్ రోడ్స్ వరకు దాదాపు 20000 మంది ప్రజలు అందరూ కలిసి కుల మతాలకు అతీతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్‌బాబు, సంఘ సేవకులు సలావుద్దీన్‌లు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనాలో ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఇజ్రాయిల్ లాంటి దేశంలకు అమెరికా లాంటి దేశాలు కొమ్ముకాయడం తప్పు అని చెప్పి ఈ విషయంపై ప్రపంచ ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని ఈ సమస్యను సద్దుమణిగేతట్టుగా చేయాలని చెప్పి ప్రధానంగా డిమాండ్ చేయడం జరిగినది.

ఇజ్రాయిల్ నేరాల్లో భాగస్వామి అమెరికా !

ఈ నెల 15వ తేదీన అల్ అహ్లి అస్పత్రిపై రాకెట్ దాడి జరిగింది. ఆస్పత్రిపై దాడికి తాము బాధ్యులం కాదంటూ ఇజ్రాయిల్ ఇప్పుడు వాదిస్తోంది. ఇస్లామిక్ జిహాద్ ప్రయోగించిన రాకెట్ గురి తప్పి ఆస్పత్రిపై పడిందని, దాంతో ఈ దాడి చోటు చేసుకుందని చెబుతోంది. అయితే ఇంతటి భయంకరమైన విధ్వంసాన్ని సృష్టించగలిగేంత శక్తివంతమైన రాకెట్లు గాజా మిలిటెంట్ల వద్ద లేవని సైనిక నిపుణులు, పలువురు మీడియా వ్యాఖ్యాతలు పేర్కొంటున్నారు. పశ్చిమాసియాలో తన ఔట్‌పోస్ట్‌గా ఇజ్రాయిల్‌ను అమెరికా పెంచి పోషిస్తూ వచ్చింది. మంచి పాటవంతో కూడిన సైనిక దండు కలిగిన దేశంగా ఇజ్రాయిల్‌ను మార్చడానికి వందల కోట్ల డాలర్ల విలువైన సాయం, అత్యంత అధునాతనమైన ఆయుధాలు, ఇతర పరికరాలు అమెరికా గుమ్మరించింది.ఆ రకంగా చేయడం ద్వారా, పాలస్తీనియన్ల అణచివేతను, వారు అనుభవిస్తున్న ఇబ్బందులను, కష్టనష్టాలను, వెస్ట్ బ్యాంక్ వంటి ఆక్రమిత ప్రాంతాల్లో జరుగుతోన్న జాతి ప్రక్షాళన వంటి చర్యలను అమెరికా పట్టించుకోలేదు. అత్యంత సౌకర్యవంతమైన రీతిలో వాటిని విస్మరించింది. 23 లక్షల మంది పాలస్తీనియన్లు నివసిస్తున్న గాజాలో గత 16 సంవత్సరాలుగా కొనసాగుతున్న అమానవీయ ఆంక్షలను, దిగ్బంధనాన్ని సమర్ధిస్తూ వచ్చింది. ఇటీవలి సంవత్సరాల్లో, వెస్ట్ బ్యాంక్‌లో యూదు ఆవాసాలను విస్తరించడం ద్వారా రెండు దేశాల ఏర్పాటు ఫార్ములాను ఇజ్రాయిల్ చురుకుగా దెబ్బ తీస్తూ, వర్ణ వివక్ష వంటి వ్యవస్థను అమలు చేస్తున్నపుడు, ఈ ద్వంద్వ ప్రణాళికలో అమెరికా, దాని పశ్చిమ మిత్రపక్షాలు కుమ్మక్కయ్యాయి. ఆత్మ రక్షణ కోసం గాజాపై దండెత్తడానికి ఇజ్రాయిల్‌కు హక్కు వుందంటూ అమెరికా పూర్తిగా సమర్ధించింది. మరోవైపు రాబోయే మానవ విపత్తును తప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.టెల్ అవీవ్‌కు రావడానికి ముందు రోజు రాత్రి దక్షిణ గాజా లోని అల్ అహ్లి ఆస్పత్రిపై బాంబు దాడితో భయంకరమైన రీతిలో మారణకాండ చోటు చేసుకుంది. ఇప్పటివరకు 471 మంది మరణించినట్లు వెల్లడైంది. 24 గంటల్లోగా రోగులు, సిబ్బంది అందరూ ఖాళీ చేయాలని లేనిపక్షంలో పర్యవసానాలను ఎదుర్కొనాల్సి వుందంటూ ఉత్తర గాజాలోని 22 ఆస్పత్రులను ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశించిన నేపథ్యంలో ఈ దారుణమైన దాడి జరిగింది. అక్టోబరు 12 సాయంత్రం ప్రజలను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. 15వ తేదీన అల్ అహ్లి అస్పత్రిపై రాకెట్ దాడి జరిగింది. ఆస్పత్రిపై దాడికి తాము బాధ్యులం కాదంటూ ఇజ్రాయిల్ ఇప్పుడు వాదిస్తోంది. ఇస్లామిక్ జిహాద్ ప్రయోగించిన రాకెట్ గురి తప్పి ఆస్పత్రిపై పడిందని, దాంతో ఈ దాడి చోటు చేసుకుందని చెబుతోంది. ఇజ్రాయిల్‌కు రక్షణగా నిలబడేందుకు అమెరికా ఎంతకైనా తెగిస్తుందనే విషయం బైడెన్ ఇజ్రాయిల్‌కు వచ్చిన మొదటి రోజే స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు మత పెద్దలు భారీ సంఖ్యలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఐటిదాడులు

బెంబేలెత్తిన బంగారు వ్యాపారులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో బంగారు వ్యాపారాలలో సరైన పత్రాలు, బిల్లులు లేని, పన్ను చెల్లించని బంగారం, నగలు పెద్దమొత్తంలో నగదును ఐటీ అధికారులు గుర్తించారు. వారికి అకౌంట్స్ అడగటంతో బంగారు వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు. బంగారు వ్యాపారంలో రెండవ ముంబాయిగా పేరుపొందిన సిరిపురం ప్రొద్దుటూరులో గత 3రోజుల నుంచి ఐటి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి ప్రముఖ బంగారు షాపుల్లో బుధవారం నుంచి అధికారులు తనిఖీలు చేపట్టారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 40మంది అధికారులు ఏకకాలంలో ఒక్కడి ప్రముఖ మూడు జ్యూవెల్లరి షాపుల్లో, వారి ఇళ్లల్లో ఆకస్మిక రైడ్స్ చేశారు. కేంద్ర పోలీసుల బలగాల రక్షణతో సోదాలు చేపట్టారు. ప్రొద్దుటూరు పట్టణంలో చిన్న, పెద్ద సుమారు 1000కిపైగా శరబు వ్యాపారులు ఉన్నారు. మరో 1000మంది దాకా ఆభరణాల తయారీదారులు ఉన్నారు. జీరో వ్యాపారానికి పేరుపొందిన ప్రొద్దుటూరులో బిల్లులు లేకుండా, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక్కడి జీరో వ్యాపారాలపై గతంలో సీటీఓ, ఐటి అధికారులు దాడులు చేసినా వారంతా ఇక్కడివారే కావడంతో సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈసారి మాత్రం బయటి ప్రాంతాల నుంచి అధికారులు వచ్చారు. స్థానిక అధికారుల సమాచారం, సహాయం, ప్రమేయం లేకుండా ఈ దాడులు నిర్వహించారు. పెళ్లిల్లు, పండుగ సీజన్లో ఇక్కడ రోజు కోట్లల్లో బంగారు క్రయ విక్రయాలు జరుగుతూఉంటాయి. ఇదంతా లెక్కల్లో చైపని వ్యాపారం కావడంతో ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం రావడం లేదు. దీంతో దసర పండుగ సమయంలో గిరాకీ బాగా ఉండే సీజన్లో కేంద్ర పన్నుల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు, బిల్లులు లేని పెద్ద మొత్తంలో బంగారు, నగలు, నగదును అధికారులు గుర్తించారు.

ఏండ్లు గడిచిన ఎక్కడి గుంతలు అక్కడే:సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఏఊరైనా,ఏపల్లెలోఅయిన రోడ్లను అభివృద్ధికి చిహ్నాలుగా భావిస్తారు. కాలిబాట నుండి జాతీయ రహదారి వరకు.మానవ సమాజాన్ని కలపడంలో అత్యంత ప్రధానపాత్రనుపోషిస్తా యని, దురదృష్ట వశాత్తు కడపజిల్లా పోరుమామిళ్ళపట్టణంలోఅధికారులు, పాలకులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అత్యంత దారుణమైన స్థితికి చేరుకొని నరకాన్ని చూపిస్తు న్నాయని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పోరుమామిళ్ళ మండలం నరసింగుపల్లి దగ్గర నుండి మల్ల కతవ వరకు జరిగిన రోడ్డు విస్తరణ పనులు తన బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ పట్టణంలోగత 6 నెలల నుండీ 24 కోట్ల రూపాయల తో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. అయితే నరసింగుపల్లి దగ్గర నుండి మలకతువ రోడ్డుకు ఇరువైపులా జేసిబితో గుంతలు త్రవ్వి, మట్టితో కూడిన డస్ట్ వేసి,అక్కడక్కడ గుంత లువిడిచిపెట్టారన్నారు. పోరుమామిళ్ళ పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి సిమెంట్ రోడ్డు,మధ్యలో డివైడర్స్ మొదలు పెట్టారన్నారు. డివైడర్ స్టేట్ బ్యాంక్ దగ్గరఆగిపోగా, అక్కడే సిమెంట్ రోడ్ బిట్ కట్ చేసి వదిలేశారు.ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగం,వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర,పాత సినిమా హాలుకు వెళ్లే దారి దగ్గర,సాయిబాబా గుడి దగ్గర బిట్లు విడిచి వాటికి డస్ట్ గాని,మట్టి గాని వేయకపోవడంతో వాహనదా రులు సర్కాస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.వారానికి తమ వాహనాలు షెడ్లకు పంపాల్సి వస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. చూడముచ్చటగా ఉన్న ప్రభుత్వ కళాశాల ప్రహరిగొడ,శ్రీ రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ ప్రహరిగో డ,స్వామీ వివేకానంద ప్రహరీ గోడ ను కాంట్రాక్టర్లు కూల్చివేస్తూ,డ్రైనేజీ కాలువను పగలగొట్టడంతో ఆపరి సరాలు మురికి నీరంతా చేరి దుర్వా సనవేదజల్లడంజరుగుతోంది.వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుండి ఒక ప్రక్క సింగిల్ లేయర్ తో సిమెంట్ రోడ్డు వేశారు.ఇరువైపులా వాహన రాకపోకలకు అడ్డంకిగా మారింద న్నారు.దీనికి తోడు దుమ్ము విపరీ తంగా వస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోవాహనాలు క్రిందపడిగాయాలపాలవుతున్నారన్నారు.సాయిబాబా గుడిదగ్గర వర్షం వస్తే నీళ్లు ఎటు వెళ్లలేక అక్కడే నిలిచి కుంటలా మారుతుందన్నారు. ఈగుంతలు అడుగడుగునా అవరోధాలు సృష్టిం చడంజరుగు తున్నాయన్నారు. అధికారులను ప్రజలు అడిగితే బిల్లులు కాకపోవడంతో పనులు ఆపామని, వచ్చినప్పుడు చూద్దామంటున్నారన్నారు. పోరుమామిళ్ళ పట్టణంలో అనేకమంది ఉన్నత పదవులు పొంది, వీరంతా ఈరోడ్డుపై ఉయ్యాల ఊగినట్లు ఎగురుతూ వెళ్తున్నా మనకేమి లే అన్నట్లు పట్టిం చుకోవటం లేదని వారు విమర్శించా రు..ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు బాగుచేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, పిరయ్య పాల్గొన్నారు.

50వ డివిజన్లో బాబుతో నేను కార్యక్రమం

పాల్గొన్న టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి, అమీర్ బాబు, మన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 50 వ డివిజన్లోని ఖాదర్ ఖాన్ కొట్టాల దగ్గర నుండి ప్రజలకి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైన భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆలంకానిపల్లె లక్ష్మీ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి మాట్లాడుతూనారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ పర్యటనలకు ప్రజలు భారీ ఎత్తున వస్తుండడంతో భయాందోళనకు గురైన ఈ సైకో జగన్మోహన్ రెడ్డి అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి గత 43 రోజులుగా నారా చంద్రబాబును అక్రమంగా నిర్బంధించారని మండిపడ్డారు .ఏ తప్పు చేయని నారా చంద్రబాబును మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని మండిపడ్డారు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ తప్పు చేయకపోయినా కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. యువత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేశారని దాంట్లో దాదాపు 3,000 మంది యువతకు శిక్షణ ఇచ్చి లక్ష మందిని ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. అక్రమ కేసులపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులను ప్రజలపై పోలీసులు కుట్రపూరితంగా చేసి నిర్బంధాలకు గురి చేస్తున్నారని మనము ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాక్షస రాజ్యంలో ఉన్నామా అని వారు మండిపడ్డారు భవిష్యత్తుకు గ్యారెంటీ అని చంద్రబాబు ఆరు పథకాలను మహాశక్తి ద్వారా ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం మహిళలకు బస్సులో ఉచిత రవాణా ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరికి 15000 చొప్పున అమ్మఒడి అందిస్తామని రైతులకు 20 వేల రూపాయలు రుణమాఫీ చేస్తామని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక్షసంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సైకిల్ ర్యాలీ చేస్తున్న టిడిపి కార్యకర్తలపై విచక్షణ రహితంగా దాడులు చేసి తెలుగుదేశం పార్టీ జెండా పుంగనూరులో తనకు కనపడకూడదు అంటూ హుకుం జారీ చేయడం దారుణమన్నారు పుంగనూరు పుడింగిని నారా చంద్రబాబు సీఎం అయిన తర్వాత జైలుకు పంపడం ఖాయమని మండిపడ్డారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఏ వైసీపీ నాయకుడు దాడి చేసిన వడ్డీతో సహా చెల్లిస్తామని వారు హెచ్చరించారు 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం సత్యమని ఆ రోజు నుంచి వైసీపీ వాళ్ళందరూ జాగ్రత్తగ ఉండాలని చెప్పి ఖబర్దార్ వైసీపీ నాయకులారా అని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదసు, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్,రవిశంకర్ యాదవ్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఐవారయ్య యాదవ్,మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , బీదోళ్ళ స్వర్ణలత, నిర్మల ఉమాదేవి, అరుణ, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, ఖాదర్ ఖాన్ కొట్టలు నాయకులు రాయచోటి. వెంకటసుబ్బయ్య, రాయచోటి పెద్దరాజు, రాయచోటి బానయ్య, జంగిటి నాగభూషణం, కొప్పోలి వెంకటసుబ్బయ్య, రాయచోటి సుబ్బరాయుడు. యువ నాయకులు రాయచోటి శివ, రాయచోటి నాగరాజు, రాయచోటి రాజు, నిత్య పూజయ, సుజిత్, మంజుల, శీను, రాఘవ, అంజి, యాదవ్, మల్లేష్, రాజు, ప్రసాద్ నాయుడు, రాజబాబు, రామచంద్రారెడ్డి, చంద్రబాబు రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆనవాయితీగా బొమ్మలకొలువు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు దసర ఉత్సవాలంటే దేశంలో ఒక ప్రత్యేక పేరుగాంచింది. అలాంటి దసర ఉత్సవాలలో పూర్వం నుండి బ్రాహ్మణుల ఇంట బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. పూర్వము నుండి వస్తున్న సాంప్రదాయాలకు విలువలను ఇస్తూ ఆ సాంప్రదాయాలను కొనసాగిస్తున్న వారు కొందరు. అందులో భాగంగా దొరసానిపల్లె రోడ్డులో ఉండే ఓ ఇంటిలో సుబ్రహ్మణ్యం శర్మ అనే ఉపాధ్యాయుడు తన ఇంట్లో నవరాత్రుల సంధర్భంగా బొమ్మల కొలువును ఏర్పాటుచేశారు. బొమ్మలకొలువు పెట్టడానికి ప్రధాన కారణం అమ్మవారికి బాలత్రిపుర సుందరీదేవి అంటే ఎంతో ఇష్టమట కనుక చిన్నపిల్లలు ఆకర్షించే విధంగా బొమ్మల కొలువులు ఉంటే వాటిని చూడటానికి చిన్నపిల్లల-ఉ ఎక్కువ వస్తారని వాళ్లు రావడం అమ్మవారికి ఇష్టమని ఒక సంప్రదాయం కూడ ఉంది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం బొమ్మల కొలువు మాత్రమే ఏర్పాటుచేస్తే ఇప్పటి పిల్లలకు ఆకర్శణీయంగా ఉండదని ఒక్కో ఏడాది ఒక రకమైన ప్రత్యేక నేపథ్యాన్ని ఏర్పాటుచేశారు. ఈ సంవత్సరం లక్ష్మీదేవితో ఏర్పాటుచేసిన బంగారు నిధి మరియు గోకులం చూడటానికి వచ్చిన వారికి ఎంతో ఆకట్టుకుంటుంది.

సుధాకర్‌ను సన్మానించిన షిర్డీ సాయి ఆలయ కమిటీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్‌ను స్థానిక మెయిన్ రోడ్ లోని శ్రీ షిరిడి సాయి దేవాలయ కమిటీ చైర్మన్ కృష్ణ ఆలయ మర్యాదలతో దేవాలయానికి ఆహ్వానించి ఘన స్వాగతం పలకడం జరిగింది. సుధాకర్ శ్రీ షిర్డీ సాయి నాధునికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ, ప్రసాదములు స్వీకరించడం జరిగింది. అనంతరం దేవాలయ చైర్మన్ కట్టమూరి కృష్ణ శాలువ, పట్టు వస్త్రాలతో సర్పంచ్‌ను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ పంచాయితీలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, దసరా పండుగ జరుపుకోవాలని, మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, వుండాలని, కడిగిన ముత్యం లాగ జైలు నుంచి బయటకు రావాలని సాయిబాబాకు మొక్కులు తీర్చుకోవడం జరిగింది అన్నారు.

ధనలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - కమలాపురం : దేవి నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీ ధన లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు కనువిందు భాగ్యాన్ని కలిగించారు. సాయంత్రం ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నవగ్రహ పూజ మహా మంగళ హారతి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి శాల సమీపంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే శ్రీ కన్యక వాసవి పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం తెల్లవారుజామున వాసవి మహిళ మండలిప్రత్యేక కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు శ్రీధనలక్ష్మి దేవి అలంకరణకు సమర్పించిన దాతలు జుట్టూరు వీర రామయ్య సులోచనమ్మ శ్రీ ధనలక్ష్మి దేవి అలంకరణకు పట్టు చీరలు సమర్పించిన దాతలు కామిశెట్టి. నందకిషోర్ కృష్ణవేణిమ్మ దాతలుగా నిలిచారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మహిళా భక్తులు కు తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు.

అనుమతులు లేకుండా గ్రావెల్ తరలింపు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని లేటపల్లె గ్రామం నుండి అక్రమంగా కొందరు గ్రావెల్ ను ప్రభుత్వ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియకుండా యదేచ్ఛగా గ్రావెల్ తరలిస్తున్నారు. పట్టపగలే గ్రావెల్ తరలిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులుగతంలో కూడా లేత పల్లె గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు తెలియపరిచిన స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిసింది ప్రభుత్వం సూచించిన ఇసుక ప్రదేశం నుండే ఇసుకను అనుమతులు తీసుకొని తరలించాల్సి ఉండగా పలువురు వ్యక్తులు టాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా రూ 6 వేల రూపాయలు పైగాని ఇసుక అక్రమ రవాణా చేస్తూ విక్రయించుకుంటున్నారని నగర ప్రజలు వాపుతున్నారు తెల్లవారుజామున మూడు గంటల నుండి ఐదు గంటల సమయంలో సుమారు 15 టాక్టర్ల పైగానే ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు చూసి చూడనట్టు సంబంధిత అధికారులు ఉండడంతోనే ఇసుక తో పాటు గ్రావెల్ తదితర వాటిని తరలిస్తున్నారని వారు తెలిపారు ఇప్పటికైనా ప్రజాధనాన్ని వృధా కాకుండా పరిరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అనుమతుల మాటున అక్రమం - మట్టి తవ్వకాల్లో చేతివాటం

కమలాపురంలోని చిన్నచెరువులో మట్టి మాఫియా అనుమతుల మాటున రెచ్చిపోతున్నారు. లెవలింగ్ పేరుతో మట్టిని దోచేస్తున్నారు. చెరువు మట్టి ప్రైవేట్ స్థలాలకు విక్రయిస్తూ భారీగా నగదు దండుకుంటున్నారు. చెరువులో నుంచి అనుమతికి మించి మట్టిని తరలిస్తుండటంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కమలాపురంలో గత రెండు రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నా అనుమతులు ఇచ్చిన అధికారులు కనీస పర్యవేక్షణ కూడా చేయకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయ్యింది. కమీషనర్ అభ్యర్థన మేరకు లెవెలింగ్ కోసం మూడు రోజుల వ్యవధిలో వంద ట్రిప్పులకు ఇరిగేషన్ శాఖ అనుమతులు ఇచ్చామని తెలిపారు. అనుమతుల పేరుతో జేసీబీ యంత్రాలతో వందలాది ట్రాక్టర్లు ఇష్టమొచ్చినట్లు మట్టిని తరలి స్తున్నా అటు ఇరిగేషన్ అధికారులు కానీ ఇటు రెవెన్యూ అధికారులు కానీ అటుగా చుట్టపుచూపు కూడా చూడకపోవడం గమనార్హం.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న నిరంకుశ మొండివైఖరి దుర్మార్గమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎస్టియు రాష్ట్ర సంఘ పిలుపు మేరకు కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా శాఖ అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్రందన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు ఎప్పుడు పడతాయో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు, పిఆర్సీ, డిఏ తదితర బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిపియస్ రద్దు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను పరమ పవిత్రమైనదిగా ప్రకటించిన ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దుపై ఇచ్చిన మాటను తప్పి మడమ తిప్పి, నిన్న జిపిఎస్ పేరుతో గెజిట్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ఆక్రందన దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ,నూతన విద్యా విధానం, సిబిఎస్ఇ, ఐబి సిలబస్ అని బైజూస్, టోఫెల్ పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తదనంతరం ఆక్రందన దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ ఆక్రందన దీక్షల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాస్ బాషా, బాలరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి వై.వెంకట సుబ్బయ్య, సీనియర్ నాయకులు జయరామయ్య, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి,శీను, చంద్రహాసరెడ్డి,మల్లేశు,ప్రతాప్ రెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, విజయభాస్కర్,శివారెడ్డి, గురుప్రసాద్ జిల్లా ,మండల బాధ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అమరవీరులకు వందనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎల్.జయంతి (డబ్ల్యుపీసీ-2173) రాసిన కవిత పోలీసుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పవచ్చు. ఆమె మాటల్లో...ఉదయపు వెలుగు నుంచి తన మనస్సులోని ఆలోచనలను పక్కన పెట్టి ఎండనక, వాననక, పగలనక, రేయనక ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడుతూ విధి నిర్వహణలో అసువులు భాసిన వారికి జోహార్..కుటుంబ సభ్యుల మమకారాలను సైతం పక్కకు నెట్టి నేరస్తులను వేటాడుతూ ఆఖరి రక్తపు బొట్టు వరకు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించే పోలీసుకు వందనం అంటూ ఆమె వ్రాసిన కవిత ఆలోచింపచేస్తోంది.

మంగళగిరి సమావేశంలో 'భూపేష్'
నేడు ప్రకాష్‌నగర్‌లో 'బాబు'తో నేను

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మంగళగిరిలో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఆ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ యువ నేత రితేష్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ బాధ్యులు జి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపేష్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి చంద్ర మోహన్‌రెడ్డితో పాటు మరికొంతమంది నేతలతో ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు.

నేడు ప్రకాష్‌నగర్‌లో బాబుతో నేను

స్థానిక పురపాలిక పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డు ప్రకాష్‌నగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం పార్టీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సారథ్యంలో బాబుతో నేను కార్యక్రమం జరగనుంది. వీరు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు చంద్రబాబు అక్రమ అరెస్టు అంశాన్ని వివరించనున్నారు. అలాగే భవిష్యత్‌కు గ్యారెంటీ, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలలో అవగాహన పెంచనున్నారు. స్థానిక పార్టీ శ్రేణులు ప్రకాష్‌నగర్ కాలనీలో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమాయత్తమయ్యారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి కూడా హాజరుకానున్నారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీయూసీ 104 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏఐటీయూసీ కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్లు పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా 11వ పిఆర్సి లో చట్టబద్ధంగా సిఫారసు చేసిన పిఆర్సి కమిషనర్ సిఫార్సులను కాదని అధికారుల కమిటీ వేసి 10వ పిఆర్సి లోని ప్రయోజనాలను కూడా రద్దుచేసి ఉద్యోగుల వైపు నడిపించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని వారు అన్నారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 104 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని ప్రతి వాడలో ఏఐటీయూసీ జెండాను ఎగరవేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. జిల్లా నాయకుడు శివరాం తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విసిట్లో భాగంగా కడప ఫుడ్ ప్లాజా, శాస్త్రి నగర్ పార్క్ మరియు అక్కయ్య పల్లి పార్క్, ఎయిర్పోర్ట్ జంక్షన్ లను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. కడప ఫుడ్ ప్లాజా ఏర్పాటు పనులను పరిశీలనలో భాగంగా పనులు మరింత వేగవంతం చేయాలని నాణ్యతా లోపాలు లేకుండా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఎలక్ట్రికల్ పనులను మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అవసరం మెటీరియల్స్ ముందుగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. భగత్ సింగ్ పార్క్ నందు మొక్కలను క్రమ పద్ధతిలో నాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పార్కు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి రోజు పార్కును శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అక్కడి సిబ్బందికి సూచించారు. ఎయిర్పోర్ట్ కూడలి నుండి పులివెందులకు వెళ్లే మార్గం మధ్యంలో ఉన్నటువంటి జంక్షన్ సుంద్రీకరణంగా మార్చడం తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ లు అబిద్ హుస్సేన్ రాజేష్ ఏఈ మణి గోపాల్ రెడ్డి దిల్షాద్ కాంట్రాక్టర్ రాజా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వై ఏపి నీడ్స్ జగన్ నిర్వహణ పై మంత్రి సమీక్ష
సామాజిక న్యాయ బస్సు యాత్రపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప, అన్నమయ్య జిల్లాల ప్రజా ప్రతినిధులతో వైసిపి చేపట్టబోయే సామాజిక న్యాయ బస్సు యాత్ర - వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాల పై చర్చించడం జరిగిందని రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ జనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా స్థానిక ఆదిత్య కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో ఏడు రాయలసీమ జిల్లాల్లో ఏడు చోట్ల బస్సు యాత్ర నిర్వహిస్తామన్నారు. ప్రొద్దుటూరు, తంబళ్లపల్లె లో మొదట విడుతలో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. యాత్ర విజయవంతం పై అందరూ కృషి చేయాలని పిలుపునిచారు. ఈ బస్సు యాత్ర బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం ఉద్దేశించినదని తెలిపారు. వక్తలు అందరూ ఆయా సామాజిక వర్గానికి చెందిన నాయకులే ఉంటారు. సిఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఏ స్థాయిలో అందరికీ మేలు జరిగిందో చెప్పడమే యాత్ర ఉద్దేశం అని తెలిపారు.

కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : దేవి నవరాత్రుల సందర్భంగా వాసవి దేవి మాత ఆరవ రోజు సరస్వతి దేవి అలంకారంలో కొలువుదిరింది. సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి దంపతులకు, మైదుకూరు నియోజకవర్గ వై ఎస్ ఆర్‌సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి దంపతులకు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి వెంకట శివ ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారిశాల వేద పండితుల చే వేద ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ దారిశావరహాలు గారి సునీల్ కుమార్, కోశాధికారి ఏలిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: స్థానిక అమ్మవారి శాల దేవాలయంలో శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు శనివారం శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో అమ్మవారి శాల అధ్యక్షుడు బన్నూరు కృష్ణమూర్తి, యువజన సంఘం అధ్యక్షుడు యాదార్ల వెంకటసుబ్బయ్య, కార్యదర్శి దుగ్గిశెట్టి గురవయ్య, కోశాధికారి గంగిశెట్టి వీరసతీష్‌కుమార్, కార్యదర్శి పబ్బతి నాగేశ్వరరావు, కోశాధికారి బింగి సుధాకర్, ఉపాధ్యక్షులు ముచ్చర్ల శేశయ్య, సుంకు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సంకు పెద్దసిద్ధయ్య, సుంకు చిన్న సిద్ధయ్య, పబ్బతి రామచంద్రయ్య, దుగ్గిశెట్టి వెంకట సుబ్బయ్య, సుంకు సుబ్బారావు, ముచర్ల సత్యనారాయణ, ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి, దుగ్గిశెట్టి గురవయ్య, గంగిశెట్టి వీరసతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి: జెసి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రామన్న పల్లె గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, సీకే దిన్నె జడ్పిటిసి సభ్యుడు నరేన్ రామానుజుల రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి గణేష్ మాట్లాడుతూ ప్రతి స్టాల్ దగ్గర పేషెంట్లను ఎక్కువ నిలబడి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఎమ్మెల్యే రవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా డాక్టర్లను సంప్రదించి ఆరోగ్యానికి సంబంధించి చికిత్సలు తీసుకోవాలన్నారు. అనంతరం రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారు పరిశీలించారు.ఇంతకుముందు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు అన్ని వసతులు కల్పించాలని అధికారు లకు సూచించారు. ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రామణ శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకట సుబ్బారెడ్డి, సొంటం నారాయణరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి తాసిల్దార్ పటాన్ అలీ ఖాన్ ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ ఈవోపీఆర్డి సురేష్ బాబు ఏపిఎం గంగాధర్ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరుగుతున్న విస్తృతస్థాయి రాష్ట్ర పార్టీ సమావేశంలో టీడీపి నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ సంస్థాగన నిర్మాణంతో పాలు బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై నారా లోకేష్ టీడీపీ నాయకులతో చర్చించినట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తదితర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసినట్లు ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా నుంచి బద్వేల్ యువనాయకులు రితేష్‌రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఏర్పాటుచేసిన అన్నదానానికి దసరా ఉత్సవాల సంధర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. శనివారం పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద సేమియా పాయసం, అన్నం, పప్పు, పెరుగన్నం, పల్లీల చట్నీతో మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని దాదాపు 800మందికి అందచేశారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. ఆకలితో అల్లాడుతున్న ప్రజల కడపు నింపడమే తన ఆశయం అన్నారు. ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని చల్లా రాజగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ వెలవలి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం
రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ రైతు ఉపాధ్యక్షులు తుమ్మలకుంట ఈశ్వరయ్య

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకొని ఒంటిమిట్ట మండలం నరసన్నగారిపల్లెలో వెలసిన శ్రీశ్రీ గంగమ్మ దేవస్థానం నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఉంటుందని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు ఉపాధ్యక్షులు తుమ్మలకుంట ఈశ్వరయ్య తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి నరసన్నగారిపల్లె గ్రామస్తులతో పాటు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గంగమ్మ ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. ఆదివారం వేకువజామున గంగమ్మకు ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారాలు, వేదపండితులతో అభిషేకాలు, గణపతిపూజ, హెరా మాలు ఉంటాయని భక్తులు వేకువజామున గంగమ్మ తల్లి ఆశీస్సులు అందుకోవాలని నరసన్నగారిపల్లె గ్రామస్తులను, మండల ప్రజలను కోరారు.

చదిపిరాళ్ల గ్రామంలో వరి పంట పొలంబడి

విశాలాంధ్ర - కమలాపురం : మండలం లోని టి. చదిపిరాళ్ల గ్రామంలో వరి పంట పొలంబడి కార్యక్రమంలో భాగంగాఆ గ్రామం లో వరి పంట దిగుబడి లాభం తదితర అంశాలపై మండల వ్యవసయాధికారి సరస్వతి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట పర్యావరణ పరిశీలనను వివరించారు.పంట పర్యావరణ పరిశీలన నందు చదరపు మీటరు లో మిత్ర పురుగులను మరియు శత్రు పురుగులను లెక్కించి తద్వారా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.వరి పంటలో ఆకునల్లి మరియు కంకినల్లి నివారణకు గాను ప్రోపార్ జైట్ 1.5ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పంచగవ్య తయారి విధానం గురించి వివరించారు.పంచగవ్య మొక్క పెరుగుదలకు మరియు పురుగు నివారణకు ఉపయోగ పడుతుంది .పంచగవ్య 3 లీటర్లు 100లిటర్లలో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.పొలం బడి కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు మమత,వెంకట కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

సారాయి అమ్ముకొని వచ్చిన డబ్బుతో ప్రజాసేవ చేస్తున్నామంటే ఎలా జగన్ గారు
పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలంలో కార్యకర్తల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల పార్లమెంటు జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సారాయి అమ్ముకొని దానితో వచ్చిన డబ్బులతో ప్రజాసేవ చేస్తున్నామంటే ఎలా జగన్ గారు ఎన్నికల ముందర మీరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఏమి ఒకసారి గుర్తు చేసుకోండి నేను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యనిషేధం అమలుపరుస్తానని చెప్పిన మీరు మాట తప్పి మడమతిప్పి నాసిరకం ముందు అమ్ముతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం వ్యాపారం చేయడం దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే మరి ఎక్కడ ఇలాంటి పరిస్థితి లేదన్నరు. అలాగే మీరు ఒక క్వార్టర్ చీప్ తయారు చేయడానికి 15 రూపాయలు ఖర్చు అయితే మీరు దాదాపు 250 రూపాయలు ఒక కోటర్న్ అమ్ముతూ ప్రజల యొక్క కష్టాన్ని దోచుకోవడమే కాకుండా వారిని అనారోగ్యం పాలవుతూ వారి కుటుంబాల నాశనం అవ్వడానికి మీరు మా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి డిమాండ్ చేసినట్టుగా మీరు మద్యం తయారీదారుల పేర్లు బయటపెట్టే ధైర్యం ఉన్నదా సిబిఐ ఎంక్వైరీకి మీరు సిద్ధంగా ఉన్నారా రాష్ట్రంలో ఒక సర్వే ప్రకారం జాతీయ సగటున 23 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. ఈ రాష్ట్ర జనాభా ఐదు కోట్ల అయితే సుమారు 80 లక్షల మంది మద్యం సేవిస్తున్నారు ఒక్కొక్క తలపైన రెండు వందల రూపాయలు ఆదాయం వస్తే రోజుకి ఎంత ఆదాయం వస్తున్నది నెలకి ఎంత ఎన్ని లక్షలు వస్తున్నది సంవత్సరానికి ఎన్ని కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది ఈ డబ్బంతా ఎక్కడికి వెళుతున్నది మీరు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, బిజెపి మండల కార్యదర్శి సుబ్బరామయ్య, బిజెపి రాజంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అబ్బిరెడ్డిస్వామి ఆలయంలో వైభవంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ అవధూత అబ్బిరెడ్డి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అట్లూరు, రెడ్డిపల్లె, కొండూరు తదితర గ్రామాల నుంచే కాకుండా బద్వేల్, ఆకుతోటపల్లె, చిట్టువాండ్లపల్లె చుట్టు పక్కల గ్రామాల వారు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవము, మృత్తికాపూజ, కంకణధారణ, ప్రధాన కలశస్థాపన, మంటపారాధన, అర్చనలు, గణపతి, లక్ష్మీనారాయణ, శ్రీ రుద్రహెూమములు, నవగ్రహ, హెూమము, దుర్గ, ఆయుష్య హెూమములు, మహ మంగళహారతి, ఆశీర్వచనము, తీర్థప్రసాదములు తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రాత్రికి ఎగువపల్లె కాలనీ వాసులచే చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలలో రెండో రోజు అవధూత అబ్బిరెడ్డిస్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు వీఆర్‌ఓ పోతిరెడ్డి అబ్బిరెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, ఆలయ కమిటీ సభ్యులు దున్నూతల ప్రతాప్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బోవిళ్ల లక్ష్మీనరసారెడ్డి, పోతిరెడ్డి నరసింహ, అగ్రహారం నరసారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, దున్నూతల రామచంద్రారెడ్డి, పాత్రికేయులు ప్రద్యుమ్న రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆలయ అర్చకులు శేఖర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని జెడ్ కొత్తపల్లి సమీపంలోజాతీయ ప్రధాన రహదారి బద్వేల్ మైదుకూర నుండి నెల్లూరు వైపు వెళుతున్న టాటా బొలెరో వాహనం ఏపీ 39,4140 ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకుడు పాలకొండయ్యను ఢీ కొట్టడంతో యువకుడు అక్కడక్కడ మృతి చెందాడు. పక్కన ఉన్నవారు గమనించి బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న బ్రహ్మంగారిమఠం పోలీసులు తన సిబ్బంది అక్కడికి చేరుకొని వివరాలను సేకరించారు పోలీసులు వివరాల మేరకు మృతి చెందిన యువకుడు బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీ ఆర్. గొల్లపల్లి గ్రామానికి చెందిన వాడని బద్దయ్య పెద్ద కుమారుడు పాలకొండయ్య అని గుర్తించినట్లుగా బులెరా వాహనం డ్రైవర్ పేరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టుతున్నట్లుగా మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు తెలియజేశారు.

నేత్రదానం చేసిన గంగన్న

విశాలాంధ్ర -పులివెందుల టౌన్: పులివెం దుల మండలం నల్లపురెడ్డి పల్లెకు చెందిన వల్లెపు గంగన్న శనివారం నేత్రదానం చేశారు. పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లి గ్రామానికి చెందిన వల్లెపు గంగన్న (60 సంవత్సరాలు) శుక్రవారం రాత్రి మరణించడంతో ఆయన భార్య లక్ష్మీదేవి, కుమారుడు చౌడయ్య, కుమార్తె వెంకట లక్షుమ్మ, తమ్ముళ్లు బాల వేంకటేష్, నారాయణ స్వామి,రమణయ్య లు నేత్రధానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది.

ఘనంగా జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల టౌన్‌లోని గ్రామ సచివాలయం-3లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డిసి గోవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, పోరుమామిళ్ల మండల వైస్ ఎంపీపీ సీఎం బాషా, టౌన్ మూడో ఎంపిటిసి సుంకర ఇషాక్, నాయకులు హబీబ్ భాష,రాళ్లపల్లి నరసింహులు నాయుడు, సుబ్బారావు, వార్డ్ మెంబర్లు నాయబ్ రసూల్, మహబూబ్ బాషా, షేక్ షరీఫ్, దేరంగుల గురయ్యా, షేక్ పొదిలి మస్తాన్, ఎంపీడీవో, పంచాయతి సెక్రటరీ, సచివాల సెక్రటరీ చెన్నకేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, సచివాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వంద రోజులకు చేరిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర- లింగాల: లింగాల మండలం వెలిగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని దేవర కోణిలో చేపట్టిన భాగవత సప్తాహం శనివారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకుంది. చాతుర్మాస దీక్షలు సందర్భంగా అనంతపురం నగరానికి చెందిన దత్త రాజ మునీంద్ర స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వచ్చేనెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున భాగవత సప్తాహం కార్యక్రమం ముగుస్తుందని నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

మురళి మోహన్ రెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర- వేంపల్లి: వేంపల్లి మండలం పాములూరు గ్రామానికి చెందిన మురళీమోహన్ రెడ్డిని శనివారం పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి పరామర్శించారు. కాలు దెబ్బ తగలడంతో వైద్య చికిత్సల అనంతరం ఆరోగ్యం కుదుట పడడంతో మురళీమోహన్ రెడ్డి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేబద్యంలో తులసి రెడ్డి పాములూరు గ్రామానికి వెళ్లి మురళీమోహన్ రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య క్షేమ సమాచారం గురించి తెలుసు కున్నారు. మురళీమోహన్ రెడ్డిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర- పులివెందుల : చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తొండూరు గ్రామానికి చెందిన కీ.శే.ఆడికె రామిరెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆడికె నాగేశ్వర రెడ్డి ధర్మపత్ని మంజుల వీరి కుమారుడు ప్రణీత్ కుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు 2,00,116 రూపాయలు విరాళం ఇస్తూ ఈరోజు 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేశారనిలి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘువేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రం, తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందించారు.

రాజంపేట నియోజకవర్గ ప్రజలకు, శ్రేయోభిలాషులకు దుర్గాష్టమి శుభాకాంక్షలు
ఏపీ ట్రాన్స్‌కో స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకొని రాజంపేట నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలుపుతున్నానని రాజంపేట నియోజకవర్గ ఏపీ ట్రాన్స్‌కో స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ అన్నారు. శనివారం ఆయన విశాలాంధ్రతో చరవాణిలో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆదివారం దుర్గాష్టమి కావున రాజంపేట నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. సోమవారం ఆయుధపూజ ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పేరు పేరున దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

మిట్స్ విద్యార్థులు డేటా సైన్స్‌లో ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) రంగంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎల్.సాహితి, పి. పూజిత మరియు జి. ధోరణి లు చెన్నైలోని సవేత యూనివర్సిటీ లో జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియంలో ప్రతిభ కనపరచి మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ పోటీలలో నిర్వహించిన పరిశోధన పత్ర సమర్పణలో మొదటి బహుమతి పొందినట్లు ఆయన అన్నారు. మెషిన్ లెర్నింగ్‌పై ఇచ్చిన పరిశోధన పత్ర వివరణ పోటీలలో ఈ బహుమతి లభించినట్లు ఈ విద్యార్థులకు ఎన్. కోమల్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మెంటార్‌గా వ్యవహరించినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఆదిత్య కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర -మదనపల్లి: పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం. లక్ష్మీ కాంత్ రెడ్డి ప్రిన్సిపల్ ఆఫ్ మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ వారు మాట్లాడుతూ జిల్లాలోని క్రమశిక్షణ గల రెండు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ ఒకటని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ అంటే నా సొంత కళాశాలల అనిపిస్తుందని. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధ్యాపకులను తల్లిదండ్రులను గౌరవించాలని నిర్దేశించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని వారికోసం ఎంతో మంచి భవిష్యత్తు ఉందని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు .వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి మరియు కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎన్. నాగ మల్లారెడ్డి గారు, ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు గారు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రజలకు వరం: ఎమ్మెల్యే నవాజ్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రజలకు వరమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే నవాజ్ భాషా అన్నారు.శనివారం సీటీఎం క్రాస్ నందు లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం లో ఎమ్మెల్యే నవాజ్ భాష పాల్గొని ప్రసంగించారు.అనంతరం వైద్య శిబిరం లోని మందులను ఎమ్మెల్యే పరిశీలించి వైద్యులతో ముచ్చటించారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు జర్నలిస్టులకు ఇంటిస్థలాల వినతికి 20 ఎళ్లు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వినతికి 20 ఎళ్లు నిండాయి.ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి మారుతున్న ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులకు జర్నలిస్టుల ఇంటి స్థలాలు, పక్కాగృహాల నిర్మాణం కోసం వినతిపత్రాలు ఇస్తున్నా అవి ప్రభుత్వాలు మారే సమయానికి బుట్ట దాఖలు అవుతున్నాయి.గత 5 సంవత్సరాల క్రితం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు అందరూ ముక్తకంఠంతో ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు కట్టించాలని జర్నలిస్టుల అద్వర్యంలో వంకర సుబ్రమణ్యం,నీలి విజయ్ కుమార్, మారెళ్ల ప్రసాద్, దాసరి రామ్మూర్తి,వాక్చర్ల నరసింహప్రసాద్ ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టిన విషయం అందరికి తెలిసిందే.ఇంటి స్థలం వస్తుందని ఎదురు చూసిచూసి జర్నలిస్టు దాసరి రామ్మూర్తి మృతి చెందాడు.అయిన ప్రభుత్వంలో స్పందన రాకపోవడం దారుణం. అప్పటి ప్రతిపక్షం ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ కొరముట్ల శ్రీనివాసులు తో పాటు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,కట్టా బాలాజి, మద్దిన కిరణ్ తదితరులు ఆమరణ నిరాహారదీక్ష శిబిరం వద్దకు వచ్చి ఇంటి స్థలాలు మంజూరు చేస్తాం అని ఎమ్మెల్యే, అప్పటి తహశీల్దార్ గౌరీశంకర్ చెప్పి నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఏపియుడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పల్లేటి రామసుబ్బారెడ్డి కూడ హజరయ్యారు.అందరి సమక్షంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.20 సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు ఎమ్మెల్యే హామీ నెరవేరలేదు. తెలుగుదేశం ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు పక్కాగృహల మంజూరు చేయరూ, వైసిపి ప్రభుత్వమే జర్నలిస్టులకు న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల తల రాతలు మారలేదు.ఇంటి స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన కూడా ప్రజాప్రతినిధులకు రాక పోవడం అత్యంత భాదాకరం, గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్పందించి రైల్వేకోడూరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు మూడున్నర శెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు కట్టించాలని నాడు అదికారులను అదేశించారు. రాజశేఖర్ రెడ్డి మృతితో జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యలు మరుగున పడ్డాయి. కొత్త కోడూరు లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పలుమార్లు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకుపోవడం జరిగింది. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తాం అని ఎమ్మెల్యే అంటున్నారు తప్ప ఇంతవరకు సమస్య నెరవేరలేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా జర్నలిస్టుల ఇంటి స్థలాలు జిఓ లు ప్రకటిస్తున్నారే తప్ప అవి అమలు కావడం లేదు.నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి ఆత్మపరిశీలన చేసుకుని జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలు కట్టించాలని జర్నలిస్టులు మొరపెట్టుకుంటున్నారు.

రాజరాజేశ్వరి దేవిగా శ్రీ ఉమాదేవి అమ్మవారు దర్శనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. రాయచోటి పట్టణం యస్ యస్ కాలనీ శివనంది సర్కిల్ శ్రీ ఉమా మహేశ్వర ఆలయం నందు దసరా మహోత్సవంలలో బాగంగా ఏడవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో శ్రీ ఉమా దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే అన్ని విజయాలు చేకూరతాయని భక్తుల విశ్వాసం.చిరునవ్వుతో చెరుకుగడను వామ హస్తముతో ధరించి దక్షిణ హస్తముతో అభయాన్ని ప్రసాదించే తత్సరూపంతో షోడ శాక్షరీ మహామంత్ర స్వరూపిణి మహాత్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శ్రీచక్ర అధిష్టానదేవత శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని దర్శించడం వలన సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అమ్మవారిని దర్శినార్థం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలు అందజేస్తున్నారు.

వెంకటేశ్వర స్వామికి అభిషేకం, పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు,అభిషేకం కార్యక్రమాలను నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆమ్రు నాయక్ తెలిపారు. సుండుపల్లి మండలంలోని ముదుంపాడు గ్రామపంచాయతీ ఆరోగ్యపురంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ఉదయం నుండి ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. మొక్కుబడులు ఉన్న భక్తులు స్వామి వారికి తలనీలాలను సమర్పించడం జరిగింది. అనంతరం ఆలయ సమీపంలోని ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.

పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: దసరా మహోత్సవాల్లో భాగంగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని తిరుపతి రోడ్డులో ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ వీర మహిళలకు దసరా పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు ఆచారి వీరయ్య, జనసేన వీర మహిళలు రజిత , జడ్డ శిరీష తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదు: కలెక్టర్

- శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు: ఎస్పి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో మాత్రమే కాకుండా రాత్రిపూట పెట్రోలింగ్, ట్రాఫిక్ ను నియంత్రించడం, మెడికల్ ఎమర్జెన్సీలు, ప్రకృతి వైపరీత్యాలు తదితర అంశాలలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారలన్దిస్తామని తెలిపారు. వారి త్యాగాలను మరచిపోకూడదని, వారి అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు.అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ ఉన్నారన్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పుడు, జిల్లా పోలీసు కార్యాలయం చుట్టూ రాళ్ళు, గుట్టలు ఉండి చిన్న అడవి మాదిరి ఉండేది. కానీ హెూంగార్డ్ నుంచి పై అధికారుల వరకు అందరూ కష్టపడి పనిచేసి, శ్రమదానం చేసి ప్రస్తుతం ఈ రూపు సంతరించుకుందని, మన కష్టానికి తోడుగా జిల్లా కలెక్టర్ సహకారంతో మన పోలీస్ గ్రౌండ్ సుందరంగా తయారు అయ్యిందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ పాల్గొన్నారు.

కృష్ణ జలాల పునఃపంపిణీ గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు:కృష్ణ జలాల పునఃపంపిణీపై కేంద్రప్రభుత్వం చేసిన గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు.శనివారం ఆయన గాలివీడులో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో జరిగిన నీటి ప్రాజెక్టుల నీటి కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందన్నారు.ముఖ్యంగా రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తూ కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాసోహం అయ్యాడని ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల భూములు బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 671 మండలాలు ఉండగా అందులో 611 మండలాలు గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, అందులో 300 మండలాలు సాగునీరు లేక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని దీంతో రైతులు ఆత్మహత్యలు, వలసలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 4న ఢిల్లీలో ఉండగానే కేంద్ర కేబినెట్ సమావేశమై కృష్ణా జలాలపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినా సీఎం నోరు విప్పకపోవడం చూస్తుంటే రాష్ట్రం ఏమైనా పర్వాలేదు,కేసులు నుంచి బయటపడితే చాలన్నట్టు సీఎం తీరు ఉందని విమర్శించారు.బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఇంతవరకు నోటిఫికేషన్ చెయ్యని పరిస్థితుల్లో ఆంధ్ర,తెలంగాణ మధ్య జల పంపిణీ బాధ్యతను మళ్లీ అదే ట్రిబ్యునల్ కు కట్టబెట్టడం సరికాదన్నారు. తెలంగాణలో ఎన్నికల దృష్ట్యా ఆంధ్ర రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తూ తెలంగాణలో అధికారంలోకి రావడమే ధ్యేయంగా గెజిట్ నోటిఫికేషన్ తీసుకువచ్చారన్నారు.దీనివల్ల రాయలసీమ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందన్నారు.అన్నమయ్య జిల్లాలో సకాలంలో వర్షాలు కురవక నష్టపోయిన రైతుల పంటలకు నష్ట పరిహారం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతకు ప్రతేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ మారెమ్మ తల్లి, శ్రీ కాళికాదేవిల ఆలయంలో శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీ మిట్టబిడికి సమీపంలో వెలిసిన గ్రామ దేవత ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆదివారం దుర్గమ్మ దుర్గామాతకు అభిషేకం పూజలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

టిడిపి రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి అధిష్టానం ఆదేశాల మేరకు తొలిసారి పార్లమెంట్ అధ్యక్షునిగా జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి ఆపాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పాలసీన పై ఇజ్రాయిల్ దాడులపాలని శాంతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మసీదు నుండి మూడు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్ పాలస్తీనా పై క్రూరమైన వైమానిక దాడులు చేయడం ద్వారా చిన్నపిల్లలు మహిళలు అమాయక ప్రజలు బలవుతున్నారు మన దేశం ప్రధాని మౌనం వీడి సంఘీభావం ప్రకటించి ఆ దేశ ప్రజలకు అవసరమైన మెడికల్ సామాగ్రి ఆహార సామాగ్రి పంపిణీ చేసి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సైద్ అమీర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా ఆయుధాలు అమ్ముకునేందుకు ఇతర చిన్న దేశాల పైన దాడులకు ప్రేరేపించడం హేయమైన చర్యని అన్నారు తక్షణం ఈ వైమానిక దాడులు ఆపి ప్రజల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్కార్ జి ముక్తిర్ అహ్మద్ ఫరీద్ బాబా హుస్సేన్ సాహెబ్ సందాని ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా దేవర రాయి నల్లగంగమ్మ తల్లి

సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో విశేషంగా ఏడవ రోజు పూజలు

విశాలాంధ్ర-సంబేపల్లె : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సంబేపల్లె శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలోఏడవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందర దేవిగా శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి దర్శనమిచ్చారు. ఆలయంలో ఈ నెల 15 నుంచి దసరా ఉత్సవాలు ఆలయ నిర్మాణ కర్త మునగా మురళీ స్వామి, కార్య నిర్వాహణ అధికారి జి కొండారెడ్డి ల పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా జరుగుచున్నాయి.ఏడవ రోజైన శనివారం పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోరినకోరికలు తీర్చేమాత..

త్రిపురత్రయంలో రెండవ శక్తి స్వరూపిణి లలితా త్రిపుర సుందరి.దేవి ఉపాసకులకు ఈమె అత్యంత ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వరీ స్వరూపం ఈ అమ్మవారు. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టాన దేవతగా లలితాత్రిపుర సుందరిని భక్తితో ఆరాధిస్తాము.సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ తల్లి. చెరుకుగడ, విల్లు, పాశాంకుశములను ధరించిన రూపంతో లలితాదేవి భక్తులను అనుగ్రహించారు.దారిద్ర్య దుఃఖాలను తొలిగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ తల్లి సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి, సృష్టి, స్థితి, సంహార రూపిణి.

పురాణ గాథ

సర్వలోకాలకు అమ్మ అయిన ఆ జగన్మాత,అన్ని లోకాలకు అధికారిణి అయిన లలిత అమ్మవారి అవతారం గురించి బ్రహ్మాండపురాణంలో కనిపిస్తుంది. భండాసురడనే రాక్షసుడు దేవతలను వేధించే సమయంలో వాడిని అంతం చేయడానికి ఆ ఆదిపరాశక్తి అవతారించవలసిన పరిస్థితి ఏర్పడింది. "అమ్మ" అవతారించాలని శివుడు యజ్ఞం ఆరంభించాడు. అందులో సమస్త విశ్వాన్ని,14 భువనాలను,7సముద్రాలను అన్నిటిని ఆహుతులుగా వేశాడు. తరువాత దేవతలందరూ తమను తాము ఆ యజ్ఞంలో అర్పించుకున్నారు. అప్పుడు ఆ చిదగ్నికుండంలో నుండి అమ్మ దేవతల రక్షణకు అవతరించిందని, దేవతా స్త్రీ సైన్యాన్ని వెంటపెట్టుకొని వెళ్ళి వాడిని సంహరించిందని తెలుస్తోంది. మన నిత్య జీవితంలో ప్రతి ఆటంకానికి ఈ లలితా సహస్రనామ స్తోత్రంలో నామాలు పరిష్కారాలుగా చెప్పబడ్డాయి.

విశేషంగా హెూమాలు...

ఆలయంనందు విశేషంగా వేదపండితులు సాయి శర్మ హెూమాలను నిర్వహించారు. ఉభయదారులుగా దేవపట్ల కట్టుగుత్తపల్లె కు చెందిన పాలగిరి ఉమా మహేశ్వరరాజు, పాలగిరి సురేష్ రాజు, పాలగిరి సుధీర్ రాజు, వెంపల్లెకు చెందిన పవన్ కుమార్, సంబేపల్లె కు ఆర్ ఎంపీ వీరశంకర్, చెందిన తేజ స్కూల్ కరెస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,ప్రముఖ న్యాయవాది ఎన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, నల్లగంగమ్మ తల్లి స్టోన్ క్రషర్స్ ఉరిమి శ్రీనివాసులు, గడికోట చంద్రశేఖర్ రెడ్డి,ఆలూరి రామచంద్ర, నూకల సురేంద్ర, అనంత చలపతి తదితరులు పాల్గొన్నారు.

కప్పును సాధించిన ఏఐటీఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర -రాజంపేట: చిత్తూరు జిల్లా, పాలసముద్రంలోని పీఎస్ఎం స్పోర్ట్స్ క్లబ్ వారు నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 52వ కబడీ పోటీలలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతిగా ఆరు అడుగుల కప్పును, రూ. 20 వేలు ప్రోత్సాహక నగదును గెలుపొందినట్లు కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగమునిలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక, శారీరక దృడత్వాన్ని ఇస్తాయన్నారు. క్రీడలలో బాగా రాణించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచడంతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం క్రీడలలో రాణించిన విద్యార్థులను వారు అభినందించారు.

నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: నీటి సమస్యను పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ పరిష్కరించారు. పీలేరు పట్టణంలోని చెన్నా రెడ్డి కాలనీలో నీటి సమస్య ఉందని ఆ విధి వాసులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమేసర్పంచ్ చర్యలు చేపట్టి సమస్యను తెలుసుకుని అక్కడ మోటరు పాడైపోయిందని తెలుసుకొని కొత్త మోటర్ తెప్పించి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించారు. దింతో సర్పంచ్ కు చెన్నారెడ్డి కాలనీ వాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పంచాయతీ ఈఓ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డికి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లామని పీలేరు వైసిపి యువ నాయకులు ఉమ్మడి జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు హబీబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల సమస్యలు, కొన్ని వార్డులలో కీలకమైన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని తక్షణమే ఆయన స్పందించి తగిన చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అభిద్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దసరా మహెూత్సవాలు

విశాలాంధ్ర-రామసముద్రం: గడచిన ఆరు రోజుల నుండి రామసముద్రం మండలంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు శనివారం మండలంలోని పలు అమ్మవారి ఆలయాలలో వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు మండలంలోని మాలేనత్తం పంచాయతీ మూగ ఎర్ర పల్లి గ్రామంలో శనివారం పంచరంగి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు ఆలయ అర్చకులు శివశంకర్ దీక్షితులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు మూగ ఎర్ర పల్లి గ్రామానికి చెందిన తిములన్న గారి కుమార్ రెడ్డ కుటుంబం ఉభయ దారులుగా వ్యవహరించారు.

వాల్మీకిపురంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు:- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నాగేశ్వరరావు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు సిబ్బందితో కలిసి ఘన నివాళులర్పించి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా రక్షకులుగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని తమ కుటుంబం సొంత పనులు ప్రత్యేక కార్యక్రమాలు అన్నిటిని వదిలి విధి నిర్వహణ ధ్యేయంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుండడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిర్వహణలో ఎన్ని సమస్యలు వచ్చినా అధిగమించి ముందుండి ప్రజలకు సేవలు అందించేది పోలీసులేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ దేవిగా రెడ్డెమ్మ తల్లి దర్శనం

విశాలాంధ్ర-గుర్రంకొండ: చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు శ్రీ అమ్మవారు శ్రీపార్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు శ్రీ అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. ఆది శక్తి స్వరూపిణి, అయిన ఈ తల్లిని ఆరాధిస్తే , అష్టైశ్వర్యాలు చేకూరుతాయని అర్చకులు పార్వతీదేవి యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. తొల్లి ఎర్రం రెడ్డి కుటుంబ సభ్యులు(అర్చకులు) ఈరోజు ఉభయ దారులుగా వ్యవహరించారు .పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది.రేపు ఎనిమిదవ రోజు శ్రీ అమ్మవారు శ్రీ దుర్గా దేవిగా దర్శనమిస్తారని ఆలయ ఈఓ శ్రీమతి మంజుల తెలియజేశారు.

సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి సిఎం సహాయ నిధి లబ్ధిదారునికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇస్మాయిల్, మండల అధ్యక్షుడు ఎం రామస్వామి రెడ్డి, రెహమాన్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, బలరాంరాజు, వై.ఆనంద్ రెడ్డి, రహీంభాష, కో ఆప్షన్ కలీం భాష, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకపోతే చర్యలు : ఎస్సై

విశాలాంధ్ర-రామాపురం : ద్విచక్ర వాహనదారులు కంపల్సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపవలెనని అలా నడవకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కొండారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించకుండ వెళుతున్న వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల పైన బాగా రద్దీ ఉండడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని వాటిలో హెల్మెట్ ధరించకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులే ఎక్కువ మరణిస్తున్నారని హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు తలకు దెబ్బలు తగలకుండా ప్రాణాలైనా నిలబెట్టుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గిరి, రఫీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పేదవారికి భూ పంపిణీ : ఎంపీపీ నాగ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-రాయచోటి:అసైన్మెంట్లో అర్హత గల ప్రతి పేదవారిని గుర్తించి భూ పంపిణీ చేయనున్నట్లు మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీ లక్ష్మీ తెలిపారు .ఎంపీపీ అధ్యక్షతన శనివారం ఎంపీడీవో సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అసైన్మెంట్ కమిటీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇబ్బందులు గుర్తించి అసైన్ ద్వారా భూ పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వేదశనిగ పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఈ ఏడాది అన్నమయ్య జిల్లాలో 26 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ అసైన్మెంట్ కమిటీలో మొదటి విడతలో 277 మంది రైతులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ విడతలో 480 మంది రైతులకు 600 ఎకరాల భూమిని సిద్ధం చేసి కలెక్టర్కు పంపమన్నారు. గున్నికుంట హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత గదుల కొరత ఉందని గ్రామస్తులు సొంత నిధులతో రేకుల షెడ్లు నిర్మించుకుంటున్నారని సర్పంచ్ భూషణ్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయితీ రాజ్‌లో జరిగిన పనులకు సకాలంలో బిల్లులు అందేలా అధికారులు దృష్టి పెట్టాలని సర్పంచ్ రఘునాథ్ రెడ్డి కోరారు. దుద్యాల గ్రామంలో నాలుగు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని ఎంపీటీసీ మీసాల భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మరమ్మత్తులు చేపట్టిన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసి గొర్ల కవిత, ఎంపీడీవో నరసింహులు, తాసిల్దార్ మహేశ్వరి బాయ్, గొర్ల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పొత్తూరు రవీంద్రనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించిన భూమిని వదిలేసి

హైవే రోడ్డును మలుపు తిప్పడం దుర్మార్గం

విశాలాంధ్ర-మదనపల్లి :అమ్మాచెరువు మిట్ట డౌన్లో జాతీయ రహదారి అలైన్మెంట్ కు విరుద్ధంగా జాతీయ రహదారిని మలుపులు తిప్పడాన్ని వెతిరేకిస్తు సిపిఐ ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజ్ ముందు జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ అమ్మచెరువు మిట్ట నుండి అంగల్లు వరకు ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయని,జాతీయ రహదారి నిర్మాణంలో బాగంగా ప్రమాదకరమైన మలుపులు తొలగించడానికి హైవే అథారిటీ వారు సర్వే నిర్వహించి ఆర్%డ%బి స్థలంతోపాటు ప్రైవేట్ స్థలాలను గుర్తించి భూమి కోల్పోయిన వారందరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి జాతీయ రహదారి నిర్మాణం చేపట్టడానికి అలైన్మెంట్ ఇచ్చిందని,కాని ప్రస్తుతం అమ్మచెరువు మిట్ట డౌన్లో నిజామ్ ట్రేడర్స్,కోల్డ్ స్టోరేజ్ నుండి ఆర్కె టైల్స్ షాప్ వరకు రహదారి మలుపు తిప్పి గతంలో ఉన్న పాత రొడ్డును కూడా వదిలేసి రహదారి నిర్మాణం చేపడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ ప్రాంతం ఆక్సిడెంట్టల్ జోన్ అని,ఇదివరకే అనేక ప్రమాదాలు ఈ ప్రాంతంలో జరిగాయన్నారు. హైవే అలైన్మెంట్ ను నిబంధనలను తుంగలో దొక్కి రహదారిని మలుపుతిప్పడం కేవలం వ్యక్తి ప్రయోజనం కోసమేనని, వ్యక్తుల ప్రయోజనం కోసం వ్యవస్థ ప్రయోజనాలను తాకట్టుపెట్టడం సరైంది కాదన్నారు. అమ్మచెరువు మిట్ట ప్రాంతంలో కార్మికులు,రోజువారీ కూలీలు నివసిస్తున్నారని,ఇప్పుడు మిట్ట ప్రాంతం ఎక్కువగా తగ్గించడంవల్ల నివాస ప్రాంతాలకు పోవడానికి,నిత్యావసరాలు తీసుకెళ్లడానికి ఇబ్బందులు వుంటాయని అన్నారు. హైవే అథారిటీ వారు వీటిని దృష్టిలో ఉంచుకొని దిగువ ప్రాంతంలో రోడ్డు హైట్ లేపి,మిట్ట ప్రాంతంలో సరిపడ మాత్రం హైటు తగ్గిస్తే ఇటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయం తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైవే అలైన్మెంట్ ప్రకారమే రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొన భాస్కర్, సిపిఐ నాయకులు సూరి, దేవ, రెడ్డెప్ప,తిరుమల,మౌలాలి బాషా, సుధాకర్ నాయుడు,స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాదరణ పొందుతున్న యస్ పి యస్ హాస్పిటల్

విశాలాంధ్ర-పీలేరు:ఇటీవల స్థానిక ఆర్ టి సి బస్ స్టాండ్ వెనుక వైపు రాజం పేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎం ఎల్ ఏ చింతల రామచంద్ర రెడ్డి ప్రారంభించిన యస్ పి యస్ హాస్పిటల్‌లో అదునాతన విదేశీ వైద్య సేవలు అతి తక్కువ ధరలకు, అన్ని రకాల టెస్టులు అందుబాటులో ఉన్నాయి. కలికిరి, చుట్టు పక్కల ప్రాంత ప్రజలు ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలు పొందుతున్నారు, ఆసుపత్రి లో అపోలో హాస్పిటల్ సర్జన్ డాక్టర్ మొహమ్మద్ వసీం, స్త్రీ వైద్య నిపుణులు షైక్ సిమ్రాన్ తో పాటి వివిధ నగరాల నుండి ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నట్టు ఎస్పీఎస్ ఆసుపత్రి షేక్ అల్తాఫ్ పేర్కొన్నారు, ఇదే కాకుండా ఇంటి వద్దకే వైద్య సహాయం లాంటి నూతన వరివాడిక కలికిరి లో మొట్ట మొదట ప్రారంభిచామని వారు తెలిపారు. ఆపరేషన్ థియేటర్ కూడా అందుబాటులో ఉండటం రోగులకి మంచి కబురు.

ఇందాదుల్లాకు జర్మన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర నూర్ బాష దూదేకుల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందాదుల్లా సేవలు గుర్తించి జర్మన్ యూనివర్సిటీ యాజ మాన్యం పెద్దలు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పొందారు. భూషణ్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫారీన్ స్టడీస్ వారు కోయం బత్తూరు సి ఏ జి ప్రైడ్ లో జరిగిన కార్యక్రమంలో ఇందాదుల్లా చేసిన సామాజిక సేవలు, కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారని,ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను చేసిన సేవలకు గుర్తించి గౌరవ డాక్టరేట్ పొందడం, నన్ను ఈస్థాయికి తీసుకోరావడం ఆనందంగా ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని అన్నారు.

వ్యాధినిరోధక టీకాలు శిశువులకు శ్రీరామ రక్షలి-డిఐఓ ఉషశ్రీ

విశాలాంధ్ర-పీలేరు:వ్యాధి నిరోధక టీకాలు తీసు కోవడం వలన కలిగే ప్రయోజనాలు ప్రతి తల్లికి తెలిసినప్పుడే సంపూర్ణ ఫలితాలు ఉంటాయని జిల్లా వ్యాధి నిధుక టీకాల అధికారిని డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. శనివారం డాక్టర్ ఉషశ్రీ పీలేరు పట్టణ చెన్నారెడ్డి వీధులో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి మరియు తల్లులకు సూచన సలహాలు ఇస్తూ నేడు మాత శిశు మరణాల తగ్గడానికి ప్రధాన కారణం వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఒకటని, క్షయ, పోలియో, కామెర్లు, కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతము, మెదడు వాపు, నిమోనియా, తట్టు, రూబెల్లా,అంధ త్వము, మొదలగు భయంకరమైన వ్యాధులు ఈ టీకాలతో నిర్మూలించ వచ్చునని,తల్లులకు వివరించారు. వారికి ఇచ్చిన టీకా ఏమిటి? ఏ టీక ఏ వ్యాధి రాకుండా అరికడుతుంది? టీకాలు వేశాక ప్రతికుల ప్రభావాలు వాటి నివారణ, తదుపరి టీకాలు ఎప్పుడు ఎక్కడ వేస్తారు. కార్డు జాగ్రత్తగా ఉంచుకోవల్సిన అవసరం డాక్టర్ ఉషశ్రీ పిల్లల తల్లులకు సూచించారు.తదుపరి రిపోర్ట్స్,రికార్డ్స్ పరిశీలించి ఆనందంవ్యక్తపరిచారు.కార్యక్రమంలో , శ్రీనివాసులు ఏఎన్ఎం విజయకుమారి, ,అయేషా సిహెచ్ఓ, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

నేలమల్లేశ్వర స్వామి ఆలయానికి రూ.2.57 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర- నిమ్మనపల్లె:మండల పరిధిలోని తవళం శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి ఆలయానికి కౌలు వేలంపాట ద్వారా రూ.2,57,500 లు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో మంజుల తెలిపారు. శనివారం శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన మామిడి తోటలను సంవత్సర కాలానికి ఫలసాయానికై తవలం గ్రామంలో దేవాదాయ శాఖ అధికారి రవికుమార్ పర్యవేక్షణలో బహిరంగ వేలం పాట నిర్వహించామని తెలిపారు. వేలంపాటలో ఆలయానికి సంబంధించిన మామిడి తోటకు కౌలు రూ.2,57,500/- లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయానికి సంబంధించిన ఇండియన్ బ్యాంక్ అకౌంట్, వాల్మీకిపురం నందు జమచేస్తామన్నారు. ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రమణారెడ్డి, సర్పంచు రెడ్డప్ప, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, గంగాధర, శంకర, రవి, రైతులు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువ పథకంలో రైతులకు దసరా పండుగ కానుక

అన్నమయ్య జిల్లాలో 4037 మంది రైతులకు లబ్ధి... జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:దసరా పండుగ కానుకగా జగనన్న పాలవెల్లువ పథకంలో భాగస్వాములైన 4037 మంది రైతులకు... అమూల్ సహకార సంఘం వారు నగదు ప్రోత్సాహకాన్ని రైతుల బ్యాంకు అకౌంట్లకు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. సహకార రంగంలో పాల డైరీ లను బలోపేతం చేసే లక్ష్యంతో అంతర్జాతీయంగా పేరు పొందిన అమూల్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 2020 డిసెంబర్లో జగనన్న పాలవెల్లువ పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఎంతో మంది రైతులు, స్వయం సహాయక సంఘాలలోని మహిళలు అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్నారు. ఈ పథకం ద్వారా అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న అర్హులైన ఎంతో మంది రైతులకు అమూల్ సహకార సంఘం వారు నగదు ప్రోత్సాహకాన్ని ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది రైతులు అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గతంలో కంటే ఎక్కువ లాభాన్ని గడిస్తున్నారని తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా.... అన్నమయ్య జిల్లాలో 4037 మందికి గాను దాదాపు 65 లక్షల రూపాయలను... అమూల్ సహకార సంఘం వారు నగదు ప్రోత్సాహకం ఇచ్చారని పేర్కొన్నారు. అక్టోబర్ 2022 నుంచి సెప్టెంబర్ 2023 వరకు 182 రోజుల కంటే ఎక్కువ రోజులు పాలు పోసిన వారు దీనికి అర్హులని, ఎన్ని లీటర్లు అయితే పాలు పోస్తారో అన్ని లీటర్లకు లీటరుకు 50 పైసల చొప్పున ప్రోత్సాహకం ఇచ్చారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా అమూల్ విడుదల చేసిన నగదు ప్రోత్సాహకం పొందిన రైతులందరికీ అభినందనలు తెలిపారు. జగనన్న పాలవెల్లువ పథకాన్ని రైతులందరూ వినియోగించుకొని, జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని తెలిపారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ అమూల్ ద్వారా నగదు ప్రోత్సాహకం పొందిన రైతులందరికీ అభినందనలు తెలిపారు... పాడి పశువుల ద్వారా జీవనం సాగించే వారికి పశు కిసాన్ క్రెడిట్ కార్డుల సౌలభ్యం ఉందని, రైతులు లబ్ధి పొందాలని తెలిపారు.

రామరాజ్యంలా జగన్ పాలన..

ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు విశేష స్పందన...

విశాలాంధ్ర-రాయచోటి: రామరాజ్యంలా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మున్సిపాలిటీ బోస్ నగర్ సచివాలయ పరిధిలో ఉదయం 7 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం ను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడప కు మన ప్రభుత్వంను ప్రారంభించారు.సాయి గణేష్ వీధి,వెంకటేశ్వర స్ట్రీట్,ఉమా మహేశ్వర స్ట్రీట్,సరస్వతి నగర్,ఎస్ ఆర్ స్ట్రీట్, ఠాగూర్ స్ట్రీట్ లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటిటికెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ,ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వ హించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగన్నర ఏళ్లలో మిగిలి పోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు.

మహిళా బంధు సీఎం జగన్..: మహిళలకు ప్రతిఅంశంలోనూ సీఎం జగనన్న పెద్దపీట వేస్తున్నారని బోస్ నగర్ ప్రాంత మహిళలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. చారిత్రాత్మక బిల్లు ద్వారా అన్ని రంగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి గౌరవస్థానం కల్పిస్తున్నారని, విప్లవాత్మక మార్పులతో, సంస్కరణలుతో మహిళలకు లబ్ధిచేకూర్చుతున్నారని, పొదుపు సంఘాల అక్కా చెల్లెమ్మలుకు బాసటగా నిలిచేందుకు వైఎస్ఆర్ ఆసరా, చేయూత,సున్నావడ్డీ, బ్యాంకు లింకేజీ తదితర పథకాలునుఏర్పాటు చేశారని మహిళల అందరి నోట ఇదే మాటలు వినపడ్డాయి. మహిళల సంక్షేమానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ బీమా, చేదోడు, అమ్మఒడి, కాపునేస్తం, నేతన్న నేస్తం తదితర పథకాల ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలోకి నేరుగా నగదును జమ చేయడం జరుగుతోందని,ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన మహిళా సంఘ సభ్యులందరూ లాక్షాధికారులు, కోట్లాధికారులుగా అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో ముందుకు సీఎం జగన్ సాగుచున్నారని, మహిళలకు రక్షణ కవచంగా దిశ చట్టాన్ని రూపకల్పన చేశారని, మహిళల భద్రత, సంక్షేమం, పురోభివృద్ధి సాధించేదిశగా విస్తృత చర్యలును ప్రభుత్వం తీసుకుంటోందని, మహిళా సాధికారతలో దేశానికే ఆదర్శంగా జగన్ ప్రభుత్వం నిలుస్తోందని, మహిళను సగర్వంగా పనిచేసుకుని తలెత్తుకునే పనిచేసుకునే స్థాయికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని, మహిళలకు జగన్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అక్క చెల్లెమ్మలు తెలిపారు. ఆశ, అంగన్వాడీ, ఏ ఎన్ ఎం తదితర మహిళా ఉద్యోగుల సంక్షేమమానికి కూడా చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తోందంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ప్రతి ఇంటా మహిళలు ఆనందంగా తెలిపారు.

రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంలోనూ, పట్టణ అభివృద్ధిలో

మీ కృషి అమోఘం...: రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంలోనూ, పట్టణ అభివృద్ధిలో తమరి కృషి అభినందనీయమంటూ బోస్ నగర్ లో గడప గడప నా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ప్రజలు అభినందనలు తెలిపారు.భూగర్భ డ్రైనేజీ, అదనపు త్రాగునీటి సౌకర్యాలు, రహదారుల విస్తరణ, విద్యాలయాల ఏర్పాటు , ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రికి భవన నిర్మాణాలు,పట్టణ సుందరీకరణ , ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారంటూ శ్రీకాంత్ రెడ్డి కి ప్రజలు కితాబునిచ్చారు. జగనన్న పాలన భేషుగ్గా ఉందంటూ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు.

గడప గడపన...ప్రజల దీవెన...: ఒకరు కృతజ్ఞత చెప్పుచున్నారు.. మరొకరు ఆనంద బాష్పాలు రాల్చుతున్నారు.. ఇంకొకరు మనసారా దీవిస్తున్నారు..శ్రీకాంత్ రెడ్డి పాల్గొంటున్న గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమం హృద్యమైన సన్నివేశాలకు వేదిక అవుతోంది. నాలుగన్నరేళ్ల పాలనను వివరిస్తూ శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్ళినప్పుడు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడంపై ఆరా తీయగా ప్రతి ఇంటికీ రెండు, మూడు పథకాలు అందినాయంటూ సంతోషంగా లబ్ధిదారులు శ్రీకాంత్ రెడ్డి కి చెప్పుచున్నారు.నెల నెలా ఒకటవ తేదీనే పొద్దు పొడవక ముందే పెన్షన్లను ఇంటికి తెస్తున్నారంటూ అవ్వా తాతలు చెప్పుచూ సీఎం జగన్ బాబు చల్లంగా ఉండాలంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్ డిసిసిబి డైరెక్టర్ సేట్ వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు ఫయాజ్ అహమ్మద్, జానం రవీంద్ర యాదవ్, విజయ భాస్కర్, సంజీవయ్య ,జగదీష్,రెడ్డి శేఖర్,మున్సిపల్ సుధాకర్ నాయక్,మల్లికార్జున రెవెన్యూ అధికారి రామాంజినేయులు,ఇతర శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వరం - ఆయుష్మాన్ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన డాఎఎ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యానికి వరం లాంటిదని యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి అన్నారు.శుక్రవారం మాధవరం-2(టమటంవారిపల్లె) గ్రామ సచివాలయం నందు సచివాలయం కార్యదర్శి షేక్ షాజియా సుల్తానా, ఏయన్ యం బి.శ్రీవిద్యలతో కలసి గ్రామ వాలంటీర్లుకు ఆభా కార్డులు ప్రజలకు పంపిణీ చేయమని అందజేసారు. ఈ పథకం క్రింద భారతదేశంలోని ఏదైనా ఎంపానెల్ చేయబడిన ఆసుపత్రులలో ఆభా కార్డు హోల్డర్ , వారి కుటుంబ సభ్యులకు ఈ ఆయుష్మాన్ డా? వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డ్ ద్వారా సంవత్సరానికి ఉచితంగా రూ. 5 లక్షల వరకు వైద్యం పొందడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఆయుష్మాన్ భారత్ డా? వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద భారతదేశం అంతటా ఉన్న ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన యోజన డాఎఎ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఎంపానెల్ ఆసుపత్రులలో ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఏదైనా సహాయం కోసం, ఫిర్యాదును ఇవ్వడానికి లేదా కార్డు హోల్డర్ సమీపంలోని ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన యోజన డాఎఎ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఎంపానెల్ ఆసుపత్రుల గురించి మరింత తెలుసుకోవడానికి వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ షేక్ షహనాజ్ పర్వీన్, డిజిటల్ అసిస్టెంట్ బి.బాల క్రిష్ణ, గ్రామ వాలింటైర్లు పాల్గొన్నారు.

క్రిస్టియన్ లతో ప్రభుత్వ పథకాలపై అవగాహన ..జిల్లా ఫాదర్ జాన్ బాబు

విశాలాంధ్ర - గుర్రంకొండ: మదనపల్లి గౌతమి నగర్ ఏసుప్రభు చర్చి పాస్టర్ ధనరాజు నాయకత్వంలో పాస్టర్ల సమావేశం జరిగినది ఈ సమావేశము లో ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు కావలసిన ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా వివిధ సమస్యలపై ఎంపీ మిథున్ రెడ్డి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేతో స్మశాన వాటిక స్థలం క్రిస్టియన్ల విద్యార్థుల ఉన్నత చదువుకు సహాయం, క్రిస్టియన్లకు రావలసిన సంక్షేమ పథకాల గురించి ఇప్పటికే చర్చించామని త్వరలోనే గుర్రంకొండ నూతనంగా నిర్మించిన చర్చ్ ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సమావేశమునందు పాస్టర్లు ఆరోహన్ సామంత్ రమణప్ప మునిరాజు తదితరులు పాల్గొన్నారు

మేడ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-రాయచోటి:రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి సుండుపల్లి మండలం లో చేస్తున్న దుర్మా ర్గాలు ఆపకపోతే వాటికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. సుండు పల్లె మండలంలోని మేడ మల్లికార్జునరెడ్డి దాడులకు దౌర్జన్యాలకు బలైపోయిన బాధితులతో కలిసి అన్నమయ్య జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక శనివారం ఉదయం రాయచోటి ఎన్జీవోహంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా బాధితులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డి రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను గౌరవించాల్సింది పోయి వారి హక్కులను హరిస్తూ చట్ట విరుద్ధంగా చుండుపల్లె ఎస్ఐ రామకృష్ణారెడ్డిని బడుగు బలహీనులపై ఉసిగొలిపి వారి ఆస్తులను అక్రమంగా కబ్జా చేయ డం కోర్టు ఆదేశాలను సైతం దిక్కరించి తన అనుచరుల కు అనుకూలంగా వ్యవహారిస్తూ బడుగు బలహీనుల హక్కులను కాలరాస్తున్నాడని ప్రజా సంఘాల నాయకులు దుయ్యబట్టారు. ప్రశ్నించిన బాధితులపై పోలీసుల ద్వారా హెచ్చరించి వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. పొలిమేరపల్లి గ్రామం ఏనుగొండ వాండ్లపల్లి కు చెందిన అయ్యప్ప రెడ్డి భూమిలో ఎస్సై రామకృష్ణారెడ్డి దౌర్జన్యంగా రాతి కట్టడాలు చేస్తున్నాడని , రాయవరం గ్రామం మిట్ట కింద పల్లి లో దళితులు రజకులు నడిచే దారి వైసీపీ నాయకులు ఆక్రమించినప్పటికీ వారిపై చర్య తీసుకోకుండా లేకుండా బాధితుల చెట్లనునరికేసి వారికి అన్యాయం చేశారని , పెద్దినేని కాలవ బెస్తపల్లి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్లను సుండు పల్లెలో వైసీపీ నాయకులు భాస్కర్ నాయుడు, బెరిపల్లి ఆక్రమించినప్పటికీ పట్టించుకోకుండా కబ్జాదారులకు సపోర్ట్ చేస్తున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే సుండుపల్లి లో నీ ప్రతి గ్రామంలో మేడ మల్లికార్జునరెడ్డి దుర్మార్గాల కొనసాగుతున్నాయన్నారు. దీనిపై ఉద్యమం చేపడతామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే బాధితులు పెద్దివీటి శివ, నగేష్, అయ్యప్ప రెడ్డి, శశి దేవమ్మ, సుగుణమ్మ ప్రజా సంఘాల నాయకులు ఓ పి డి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్ ఎంఆర్పిఎస్ నాయకులు రామాంజనేయులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్ బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగముని , అంబేద్కర్ సేన నాయకులు తాతయ్య జనసేన నాయకులు లక్ష్మి నారాయణ , రజక సంఘం నాయకులు రమేష్ శ్రీనివాసులు న్యాయవాది ఉత్తేజ్ కుమార్ రావు,ఏఐవైఎఫ్ టి ఎల్ వెంకటేష్ డి.బి.ఎఫ్. నాయకులు బీ.బాను ప్రకాష్ విద్యావంతుల వేదిక మారుతి శంకర్, మాలమహానాడు కే.వి.రమణ ఆమాద్మీ నాయకులు రహిం జనసెన సలీం, రాజగోపాల్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

సాగుచేసి.. అప్పులు పాలై రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-పీలేరు :రైతు హత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పీలేరు మండలంలో చోటు చేసుకుంది. పీలేరు మండలం ముడుపుల వేములు పంచాయతీ వెంకటాద్రిళ్లుకు చెందిన రామచంద్ర(46) అనే రైతు 1.5 ఎకరాలు టమాటా సాగు చేశాడు. ఒక బోరు బావి కూడా తవ్వాడు. అందులో నీళ్లు పడ లేదు. సాగు కోసం చేసిన అప్పులు చేశాడు. టమాటా సాగులో నష్టాలు వచ్చాయి. ఈ క్రమంలో రుణదాతలు నుంచి ఒత్తిడి ఎక్కువ అయింది. దీంతో శనివారం వ్యవసాయ పొలాల వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పీలేరు. పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ విఆర్ఓను దాతలు ఆదుకోండి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు మండలం మేళ్లచెరువు గ్రామ విఆర్ఓ. టి. వెంకటరమణకు, ప్రమాదవశాత్తు గత గురువారం ఉదయం బైక్ ఆక్సి డెంట్ అయ్యి తీవ్రగాయాలు అయినవి. ప్రస్తుతము స్విమ్స్ తిరుపతి నందు ఆపరేషన్ చేయవలెనని వైద్యులు తెలిపి యున్నందున, ఆర్థికముగా ఇబ్బందులు యున్నవని, హెల్త్ కార్డు కూడా లేదని తెలిసినది. కావున మన సహోద్యోగి వైద్యమునకు ప్రతి ఒక్కరు మీకు తలచిన ఆర్థిక సాయము చేయవలయునని,అతని ఫోన్ పే.నెంబర్ 9885594952 చేయాలని కోరుతున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లు గవర్నర్ ఆమోదం పట్ల హర్షం

విశాలాంధ్ర-రాయచోటి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి లలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపడం నేడు గవర్నర్ ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు. ఒండు దశాబ్దాల కాలం పాటు ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు రెగ్యులర్ చేయడం ప్రక్రియను వేగవంతం చేయడం అభినందనీయమన్నారు.ఏపి రాష్ట్ర ఎన్నికల ప్రారంభం కంటే ముందే రెగ్యులర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: దసరా మహోత్సవాల్లో భాగంగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని తిరుపతి రోడ్డులో ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ వీర మహిళలకు దసరా పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు ఆచారి వీరయ్య, జనసేన వీర మహిళలు రజిత , జద్ద శిరీష తదితరులు పాల్గొన్నారు.